



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 7 జూన్ 2025 పేజీలు 8


# పాలమూరు- రంగారెడ్డి ని పూర్తి చేసి, బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం

**- ప్రపంచంతో పోటీపడేలా - తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేస్తాం - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

మహబూబ్ నగర్,మేజర్ న్యూస్: వెనుకబడిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం, అందుకు కావలసిన నిధులు సంపూర్ణంగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో 72 కోట్ల వ్యయంతో (12 ) 33/11 కె. వి సబ్ స్టేషన్ లు,132/33 కె. వి.(1) విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్ ఆర్, భూ సేకరణకు సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేస్తాం, నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్ల మధ్య ఉన్న గ్యాప్ ను పూరించేందుకు అవసరమైన నిధులు విడుదల చేస్తాం. ఉద్దండపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 70 కోట్లు కావాలి అంటే వాటిని వెంటనే విడుదల చేశాం, భవిష్యత్తులో ఎన్ని నిధులు అవసరమైతే అన్ని నిధులు విడుదల చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నాటి పాలకులకు ప్రజలపై ప్రేమ లేదని వారి కుటుంబ సభ్యులే వాస్తవాలను బయటపెడుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు, ప్రజలకు నిధులను ఖర్చు పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రం ప్రపంచం తోనే పోటీపడేలా పరిపాలన చేస్తుంది, ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా పాలనను కొనసాగిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అండదండలు ఉండాలని కోరారు. వ్యాపారాలు, కాంట్రాక్టులు చేయాలనుకుంటే ఎమ్మెల్యేలు కావాల్సిన అవసరం లేదని.. ప్రజల గొంతుకై శాసనసభలో మాట్లాడి ప్రజల అవసరాలను తీర్చి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ పెంచే ఎమ్మెల్యేలను ఎన్నుకున్నందుకు మహబూబ్ నగర్ ప్రజలను డిప్యూటీ సీఎం అభినందించారు. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆశయాలే నిజంగా పనిచేస్తాం, వారి ఆశయాలే మా లక్ష్యంగా పరిపాలన అందిస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. కృష్ణా నది ఒడ్డున ఉన్న పాలమూరు బిడ్డలు ఆ నీళ్లను వారి భూముల్లో పారించుకునేందుకు ప్రత్యేక రాష్ట్రం తీసుకొని వచ్చారు, అయితే 10 ఏళ్ల కాలంలో జిల్లాల్లో గత పాలకులు ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని



విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆనాడు చేపట్టిన జూరాల, కోయిల్ సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశామని గుర్తు చేశారు.

మిగతా 2లో

# శాశ్వత పరిష్కారం భూభారతి చట్టం

- రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయి

**- మంత్రి జూపల్లి కృష్ణ రావు**



**చిన్నంబావి మేజర్ న్యూస్:** దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో భూ భారతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తన సొంత గ్రామమైన పెద్దదగడ లో భూభారతి చట్ట ప్రకారం ఇల్లు లేని నిరుపేదలకు గ్రామంలో నే 150 గజాల ప్లాట్లను పంపిణీ చేస్తామని అదేవిధంగా ఆహ్వాలైన వారికి పక్కాగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇప్పటికే పెద్దదగడ గ్రామానికి 100 ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసామని గ్రామంలో అరులైన పింఛన్దారులకు రేషన్ కార్డు భూ సమస్యలు అన్ని తను దగ్గర నుండి సమస్యలు పరిష్కరించే విధంగా చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ ఎంపీడీవో రమణారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి కృష్ణ ప్రసాద్ తేజ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొనసాగుతున్న మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు రంగారెడ్డి, మార్కండేయ ఇరిగేషన్, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలోని పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై గత నెల 30న సమీక్షలో ప్రాజెక్టుల వారీగా నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం పురోగతి సాధించిన భూసేకరణ పనులపై అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణపై ఆయా స్థాయిలో ఉన్న చర్యలను తక్షణమే పూర్తిచేసి భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని రెవిన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియలో ప్రాజెక్టుల వారీగా డిస్ట్రిబ్యూషన్ కెనాల్లా వారీగా రెవెన్యూ సర్వేయర్, ఇరిగేషన్ అధికారులతో కూడిన ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి సర్వే పనులను వేగవంతంగా చేపట్టాలని సర్వేయర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులకు సేకరించిన భూమికి రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్నపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జిల్లా పరిధిలోని 14 ప్యాకేజీల పరిధిలో ప్రాజెక్టుకు కావలసిన 11930.22 ఎకరాల భూసేకరణ కావలసి ఉండగా ఇప్పటివరకు 11899.07 భూ సేకరణ పూర్తి అయిందని ఇంకా 31.15 ఎకరాల భూ సేకరణ పెండింగ్లో ఉందన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల పరిధిలోని 28వ ప్యాకేజీకి 3907 ఎకరాల భూసేకరణ అవసరం ఉండగా ఇంకా 27 ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉందన్నారు.29వ ప్యాకేజీ పరిధిలోకి 8936 ఎకరాల భూసేకరణ అవసరం ఉండగా, ఇంకా 242 ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. 30వ ప్యాకేజీకి 5327 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, ఇంకా 256 ఎకరాల భూ సేకరణ జరగాల్సి ఉందని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను ఆయా స్థాయిలలో పనులు పూర్తి చేసి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మార్కండేయ ఎత్తిపోతల పథకానికి 168.69 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 64 ఎకరాల భూసేకరణ పూర్తి అయిందని, మిగిలిన 104.42 ఎకరాల భూ సేకరణ ప్రక్రియకు తక్షణమే సర్వే పనులు పూర్తి చేసి, ఈ నెల చివరి నాటికి భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు 3689.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 30383.22 ఎకరాల భూసేకరణ పూర్తి అయిందని, మిగిలిన 244.15 ఎకరాల భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కర్నె తాండ ప్రాజెక్టుకు సంబంధించి 23 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 19 ఎకరాలు పూర్తి అయిందని మూడు ఎకరాల 28 గుంటల భూమిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు శ్రీధర్, పార్థసారథి, మురళి, జిల్లా సర్వే ల్యాండ్ అధికారి నాగేందర్, ఆర్డీవోలు శ్రీను, మాధవి, సురేష్, భూసేకరణ విభాగం కలెక్టరేట్ సూపరిండెంట్ నారాయణ, కార్తీక్ రావు, రెవిన్యూ నీటిపారుదల శాఖల అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమానికి హాజరైన కలెక్టర్




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2025–26 కార్యక్రమాన్ని భూత్పూర్ మండలం పోతుల మడుగు గ్రామం ,గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు మౌలిక సదుపాయాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్, బోధన కృత్రిమ మేధా తరగతుల నిర్వహణ, అనుభవ అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులచే పాఠశాలలో బోధిన , తెలుగు ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఆరోగ్య పాఠశాల నిర్వహణ, ఆహ్లాదమైనటువంటి పాఠశాల వాతావరణము, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఇలా అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాల యొక్క నమోదును పెంచే విధంగా ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామస్థులు,పాఠశాల కమిటీలు కూడా బాధ్యతగా బడి ఈడు ఉన్న 5 సంవత్సరం ల వయస్సు నుండి 15 సంవత్సరం ల వయస్సు వరకు ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో,5 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలను ఆంగన్ వాడి కేంద్రం లో చేర్పించాలని అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ నుండి జూన్ 30 వరకు గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని ఆన్నారు. 10 వ తరగతి,ఇంటర్ పెయిల్ అయిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్ష లు హాజరు కావచ్చని తెలిపారు. ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమం ద్వారా చదువుకున్న వారు వాలంటీర్ గా నిరక్షరాస్యులకు చావడం,రాయడం నేర్పించాలని అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామం కు రెవెన్యూ అధికారులు వచ్చి ఉచితంగా దరఖాస్తులు స్వీకరించి భూ సమస్యలు నిర్దేశిత సమయంలో గా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో,తహశీల్దార్ మండల విద్యాధికారి ఎంపిడిఓ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ , ఏపీఎం, అంగన్వాడి సూపర్వైజర్ మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ ను ప్రశాంతంగా జరుపుకోవాలి
## పటిష్ట బందోబస్తు ఏర్పాటు
### - ఎస్పీ యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరు లకు బక్రీద్ పండుగ శుభాకాం క్షలు తెలిపి, ఎస్పీ మాట్లాడు తూ త్యాగానికి ప్రతికగా ముస్లిం సోదరులు జరుపుకు నే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు చేశామని, బక్రీద్ పండుగ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందుకు పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగిం దనీ తెలిపారు. నారాయణ పేట జిల్లా పరిధి లో ఉన్న ఈద్గాల దగ్గర ప్రార్ధన మంది రాల వద్ద ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పండగ రోజు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతామతసామరస్యాన్ని కాపాడుకుంటూ సామర స్యంగా, శాంతియుతంగా పరస్పరం ఇతర మతాలను గౌరవించుకుంటూ తమ పండ గలను సంతోషంగా జరుపుకో వాలని ఎస్పీ కోరారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూ డదని తెలియజేశారు. సోషల్ మీడియాలో పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా వివాదా స్పదంగా పోస్టులు చేస్తే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు అత్యవసర సమయం లో 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్8712670399 కి, డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

## పాలమూరు- రంగారెడ్డి ని పూర్తి చేసి, బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)





నాటి కాంగ్రెస్ పాలకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతిస్తే 2015 జూన్ మాసంలో కరివేన ప్రాజెక్టు దగ్గర నాటి సీఎం కేసీఆర్ పునాది వేసి మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చారు, పది సంవత్సరాలు అయిన నీళ్లు ఎందుకు పారించలేకపోయారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడిగా నార్లాపూర్ వద్ద పంపు స్విచ్ ఆన్ చేసి వెంటనే ఆఫ్ చేసి అద్భుతం చేశాం, పాలమూరు బంగారం అయ్యిందని అరచేతిలో వైకుంఠం చూపారు, చందమామ కథలు వినిపించారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బొంబాయి ,బొగ్గు భాయి, దుబాయి అని పాటలు చెప్పిన వాళ్ళు అభివృద్ధిని పక్కనపెట్టి వెళ్లిపోయారు.. బాగా వెనుకబడిన పాలమూరు జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పండుగ పేరుతో బహిరంగ సభ నిర్వహించి యావత్ క్యాబినెట్ ను ఆహ్వానించి వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని యావత్ క్యాబినెట్ అర్థం చేసుకొని విద్యుత్తు, సాగునీరు, విద్యా, వైద్యం, రోడ్లు ఇలా అన్ని రంగాల్లో పాలమూరు అభివృద్ధి చేసేందుకు కావలసిన నిధులు మంత్రివర్గం అందిస్తుందని వివరించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలతో పాటు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం అన్నారు. మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో మనసున్న ప్రభుత్వం హృదయంతో ఆలోచించి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తుంది అన్నారు. 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్తు సర్వరా చేస్తున్నాం ఇందు గాను ప్రతి సంవత్సరం విద్యుత్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 12,500 కోట్లు కడుతుంది అన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన పనిలేదని, పేదలకు డబ్బులు మిగలాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి ఈ పథకానికి ప్రభుత్వం ఏడాదికి 200 కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఒక దేవరకద్ర నియోజకవర్గం లోని 45,155 మంది అంటే 71 ఒక శాతం గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు గతంలో ఆర్థికంగా బలంగా ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోయిందని ప్రశ్నించారు. జనంలో సగభాగమైన మహిళలను ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందించామని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులకు 10 సంవత్సరాలపాటు మహిళలు ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. బలహీనవర్గాల పిల్లలు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలల్లో చదివించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది ఇందుకోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. ఇప్పటికే వంద శాసనసభ నియోజకవర్గాల్లో భూమి పూజలు చేశామని తెలిపారు. 10 సంవత్సరాల పాటు పరిపాలించిన వారికి పేద బిడ్డలు చదువుకునే గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీలు పెంచాలన్న ఆలోచన రాలేదు, ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే మన బిడ్డలు బాగా తింటేనే చదువులపై దృష్టి పెట్టగలుగుతారని ఆలోచించి 40 శాతం డైట్ చార్జీలు 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు నిరుద్యోగుల ఆశలు ఆవిరి అయ్యాయి, వారి కలలను నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాని యువత వారి కాలపై వాళ్లు నిలబడేందుకు ఎనిమిది వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం అనే పదాన్ని త్వరలో ప్రారంభించబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోనియాగాంధీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అడవి బిడ్డల కోసం వారు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చారు. గిరిజన బిడ్డలు సాగు చేసుకునేందుకు పోతే వారినీ ట్రాక్టర్లు, బుల్డోజర్లతో గత పాలకులు తొక్కించారు, అడ్డం పోయిన గిరిజన మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టిన చరిత్ర గత పాలకులు ది అని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతికేలా 12,600 కోట్ల రూ. లతో ఇందిరా సౌర గిరిజల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చాం అన్నారు. రాష్ట్రంలోని గిరిజనుల ఆధీనంలో ఉన్న 6.70 లక్షల ఎకరాల్లో ఉచితంగా బోరు బావులు, సోలార్ పంపు సెట్లు, అవకాడో వంటి మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన ఏ సంక్షేమ పథకాలు రద్దు చేయలేదని అన్నారు.ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉన్నప్పటికీ సి.ఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వంలో రైతులకు,రుణ మాఫీ,సన్న బియ్యం సరఫరా,200 యూనిట్ లకు గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్,500 రూ.లకు సిలిండర్ కొత్త పథకాలు కూడా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే కరెంట్ రాదు అని ప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 మాసాల్లో నిరాటంకంగా కరెంట్ సరఫరా చేస్తోందని అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ లోని నియోజకవర్గాల్లో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి,దేశానికి కాంగ్రెస్ పార్టీ యే శ్రీ రామ రక్ష అన్నారు.మహిళా,రైతు,యువజన సంఘాలు ఒక్కటిగా గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కు కృషి చేయాలని అన్నారు. దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం,రహదారులు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 సం. ల పాలన లో కరెంట్ లేక పంటలు ఎండి పోయాయని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం వ్యవసాయం పై ఆధార పడి ఉన్నదని అన్నారు. రైతుల కరెంట్ కష్టాలు తీరాలని డిప్యూటీ సి.ఎం.దృష్టికి సబ్ స్టేషన్ లు మంజూరు చేయాలని కోరగా నియోజకవర్గం లో( 12 )33/11,కె.వి.సబ్ స్టేషన్ లు,132/33 కె.వి సబ్ స్టేషన్ లు మంజూరు చేశారని రైతుల తరపున ధన్య వాదాలు తెలిపారు. సబ్ స్టేషన్ ల ఏర్పాటు తో లో ఓల్టేజ్ సమస్య తీరుతుందని అన్నారు. దేవర కద్ర నియోజకవర్గం లో42 వేల కుటుంబాలకు 200 యూనిట్ ల వరకు ఉచితంగా బిల్లు కట్టకుండా ప్రభుత్వం కరెంట్ ఇస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పేదలకు పంపిణీ చేస్తుందని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ పానెల్ లు,పెట్రోల్ పంపులు,బస్సులు కొనుగోలు చేసి టి.జి.అర్.టి.సి కి అద్దెకు ఇస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సం.లలో దేవరకద్ర నియోజకవర్గం లో ఒక్క డిగ్రీ కళాశాల ఏర్పాటు కాలేదని అన్నారు.చదువు కోసం మహబూబ్ నగర్ వెళ్ళ వలసి వచ్చేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాలకు భవనం మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రం లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం బావిస్తుందని అన్నారు. మూసా పేట మండలం లో కూడా డిగ్రీ కళాశాల మంజూరు అయిందని అన్నారు. పాఠశాలలు ప్రారంభం నాటికి స్కూల్ యూనిఫాం లు,పుస్తకాలు అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 సం. ల పాలన లో విద్యా,వైద్యం నిర్లక్ష్యం చేశారని అన్నారు.

దేవరకద్ర లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు మొదలు అయ్యాయని,సంవత్సరం లోపు పూర్తి చేస్తామని అన్నారు. నేషనల్ హైవే 68 కి మీ ఉందని,ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు,మూసా పేట మండలం జానం పేట లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. మండల కేంద్రం లో ఆసుపత్రులు అప్ గ్రిడ్ చేస్తున్నట్లు తెలిపారు పేరూర్,కొత్త కోట,సి.సి.కుంట లో 30 పడకల ఆసుపత్రి పనులు త్వరలో చేపట్టి పూర్తి చేస్తాం అన్నారు. గత ప్రభుత్వ హయం లో పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. పాల మూరు రంగా రెడ్డి 3 సం.లో పూర్తి చేస్తానని చెప్పి మాయ మాటలు చెప్పారని అన్నారు.మన్యం కొండ దగ్గర చౌదర్ పల్లి లిఫ్ట్ స్కీం కు రిపోర్ట్ ఇచ్చినట్లు,ఇందుకు అనుమతి ఇవ్వాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ పెన్షన్ లు,రైతు భరోసా,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తదితర పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. డిజి దేవరకద్ర నియోజకవర్గం లో న్యూ ఆపరేషన్ సబ్ డివిజన్,న్యూ ట్రాన్స్ఫార్మర్ రిపేర్ సెంటర్ కు అనుమతులు ,పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరారు.శాసన సభ్యులు మేఘా రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడారు.ఈ సందర్భంగా మైనార్టీ మహిళలకు 200 కుట్టు మిషన్ లు నియోజవర్గం లో పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు మంజూరు చేశారు సమావేశం లో శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి ,మేఘా రెడ్డి,జిల్లా కలెక్టర్ జి. విజయేందిర బోయి,ట్రాన్స్ కో సి.ఎం.డి.కృష్ణ భాస్కర్,టి.జి.ఎస్.పి.సి.డి.ఎల్.సి.ఎం.డి.ముషార ఫ్ ఫారూఖీ, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా శ్రీ ఆంజనేయ స్వామికి రజత కవచధారణ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి మూల విగ్రహానికి వెండితో తయారుచేసిన కవచాన్ని ఉడిపి ఫలమారు ఉభయ పీఠాధిపతులు చేతుల మీదుగా కవచనాన్ని అలంకరింపజేశారు. ఆలయ అర్చకులు ఆధ్యకేశవాచారి, చైర్మన్ గిరిరావు ఆధ్వర్యంలో వామనాచారి కృష్ణాచారి మద్వాచారి తిరుమల్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామీజీలు మాట్లాడుతూ పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు మంత్ర అక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

## సీఎం సహాయ నిధి16,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన పద్మావతి తండ్రి నర్సింహులు కు చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 16,500 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, రాయచూరు కౌన్సిలర్ తిమ్మారెడ్డి, నాయకులు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో ధరూరు మండలం పరిధిలోని పాఠశాలలకు విద్యార్థులకు సంబంధించిన టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఒకటి నుంచి పది వరకు గల టెక్స్టబుక్స్ మండలంలోని ప్రతిపాఠశాలలకు బడులు తెరిచేలోగా పంపిణీ పూర్తి చేస్తామని మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిఆర్పిలు నర్సింలు, శేఖర్ మరియు ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీధర్ పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పక్కగా అమలు చేస్తున్నాం...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారా నాణ్యత విషయంలో డైట్ ప్రకారం పక్కాగా అమలు చేస్తున్నామని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు అన్నారు. శుక్రవారం జిల్లా జనరల్ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రాల్లోని వంట గదులను ఆర్ఎంఓ డాక్టర్ శివప్రసాద్ తో కలిసి తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, పంట గదిలోనే వండిన ఆహారాన్ని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల హైదరాబాదులోని ఎర్రగడ్డ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్ జరిగిందని, దీంతో అన్ని ఆసుపత్రిలో కూడా అలాగే జరుగుతుందనుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో గతం కంటే ఎంతో మెరుగైన ఫలితాలు సాధిస్తూ రోగులకు నాణ్యవంతమైన భోజనం అందిస్తున్నామని, మెనూ ప్రకారమే డైటీషియన్ ఆమోదంతో భోజనం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు వైద్యులు భోజనం చేసిన తర్వాతే రోగులకు వడ్డించడం జరుగుతుందని, వంటగదిలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం, క్వాలిటీ రైస్ వాడటం, తాజా కూరగాయలనే వాడటం, ప్రతి రోగికి గుడ్డు, అరటిపండు అందించడం కూడా జరుగుతుందన్నారు. డయాబెటిక్ రోగులకు సైతం చపాతీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎమ్మెల్యే మెగారెడ్డి నిత్యం ఆసుపత్రి పై పర్యవేక్షిస్తూనే ఉన్నారని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్త కథనాలు ప్రచారం చేయడం వల్ల సమాజానికి కూడా చేటు కలిగిస్తుందని అన్నారు.

## నర్సంపల్లి తాండలో బడిబాట కార్యక్రమం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో భాగంగా తిరుమలాపూర్ గ్రామపంచాయతీ నర్సంపల్లి తాండాలో ఉపాధ్యాయ బృందం ఇంటింటి ప్రచారం నిర్వహించి,బడి ఈడు గల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా గ్రామస్తులను కోరారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని,ప్రైవేటులో బడి పిల్లల్ని చేర్పించోదని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయమని ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా గ్రామస్తులను కోరారు.గ్రామస్తుల నుంచి కూడా సానుకూల స్పందన వ్యక్తమైంది.ప్రధానోఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి తెలిపారు.

## బడిబాట కార్యక్రమాన్ని పకడ్బదీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా, డ్రాప్ అవుట్ అవకుండా ఉండేందుకు బడిబాట కార్యక్రమాన్ని పకడ్బదీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో బడిబాట కార్యక్రమం, ఏకరూప దుస్తుల పై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని అన్నారు.గత విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందరూ ఈ ఏడాది 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తప్పకుండా పాఠశాలలో నమోదు కావాలన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లలు ఏ పాఠశాలలో చేరతారో స్పష్టమైన జాబితా తయారు చేసి,ప్రతి విద్యార్థి పాఠశాలలో తప్పకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారికి సూచించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన మార్గనిర్దేశం ఇచ్చి పాఠశాలలో తప్పకుండా చేర్పించాలని అన్నారు.బడిబాట కార్యక్రమం నిర్వహణలో ప్రతి రోజు నిర్వహించే కార్యాచరణను నివేదిక రూపంలో సమర్పించాలని అన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి అంగన్‌వాడీ, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల పిల్లలను గుర్తించి,గ్రామ విద్యా రిజిస్టర్‌ను నవీకరించాలని సూచించారు.బాల్య వివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని,ప్రతి ఒక్కరూ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు, డీఈవో అబ్దుల్ గని, డిపిఓ నాగేంద్రం, సంక్షేమ అధికారి సునంద,ఈడి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,మండల విద్యాధికారులు,ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట ను విజయవంతం చేద్దాం ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధరూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన బడిబాట కార్యక్రమంను విజయవంతం చేద్దాం అని ఉపాధ్యాయులకు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు. ముఖ్యంగా ప్రతి పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మా జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు కూడా వారి యొక్క పాఠశాల గ్రామంలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలి. అలాగే బడి ఈడు పిల్లలను మరియు బడి బయట పిల్లలను మరియు మధ్యలో బడి మానివేసిన వారు మొదలగు విద్యార్థులను గుర్తించాలి. గుర్తించిన వారిని బడిలో చేర్పించాలి. అలాగే అంగన్వాడి కేంద్రంలో ఉన్న ఒకటో తరగతికి చేరబోయే విద్యార్థులను కూడా పాఠశాల పరిధిలోగల అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను గుర్తించి, వారిని కూడా పాఠశాలలో చేర్పించాలి. ప్రాథమిక పాఠశాలలకు ఐదో తరగతి మరియు ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను కూడా దగ్గరలో ఉన్న ఉన్నత పాఠశాలలో చేర్పించుటకు కృషి చేయాలి. పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులు అప్డేటెడ్ గా ఉంచాలి. ముఖ్యంగా విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి. ముఖ్యంగా ఆయా గ్రామాలలో ఉన్న విద్యాధికులు మరియు ప్రజా ప్రతినిధులు మరియు మా లక్ష్మి సంఘాల ప్రతినిధులు అలాగే అంగన్వాడి కార్యకర్తలను అందరిని కలుపుకొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరియు సిఆర్పి నర్సింలు పాల్గొనడం జరిగింది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు మహిళలు,శిశు, వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగులకు రూ.21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని తెలిపారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి, ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని,అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు యు డి ఐ డి కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయా సదుపాయాలు పొందగలరని అన్నారు.ప్రభుత్వం ద్వారా రూ.4000 పింఛన్, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్,ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.త్రైసైకిళ్లు 28, బ్యాటరీతో నడిచే త్రైసైకిళ్లు 35,వీల్ చైర్లు 7,వాకింగ్ స్టిక్స్ 8,క్రచెస్ 4,బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో) 16, టీఎల్ యం కిట్లు 12,సుగమ్య కేన్ 2 ,స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2 పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు.మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని సూచించారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా త్రైసైకిళ్లు,బ్యాటరీ త్రైసైకిళ్లు,వీల్ చైర్లు, అవసరమైన ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.జిల్లాలో 93 మంది దివ్యాంగులకు రూ. 21.27 లక్షల విలువైన 114 పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ఆల్మికో ప్రతినిధి సునీత దాస్,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం మరియు అచ్చంపేట పట్టణంలో అర్హులైన వారికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని,యువతను ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చింది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్,స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్ సునీత రెడ్డి, విజయ డైరీ చైర్మన్ నర్సా యాదవ్, టౌన్ అధ్యక్షులు రఘురాం,ఇతర సీనియర్ నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం.



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం యంగంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తాడూరు మండల పరిధిలోని యంగంపల్లి ప్రాథమిక పాఠశాల లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.జ్యోతి అంగన్వాడి ఉపాధ్యాయురాలు సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు జి. జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనె నాణ్యమైన విద్య అందుతున్నదని,అంతేకాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు,దుస్తులు, మధ్యాహ్న భోజనము ఉంటుందని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందుతున్నదని కన్నతల్లి లాంటి సొంత ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను వదులుకోవద్దని,బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నాడని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి

### - జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం లో వినతి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టుల పై తప్పుడు కేసులు పెట్టీ పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్ల కుండా చూడాలని జడ్చర్ల విలేకరులు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ తిరుపతయ్యా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్ కృష్ణ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ మండలంలో ఇతనియల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా వార్తలు రాసి ప్రచురించిన జనం సాక్షి దినపత్రిక ఎడిటర్ ఏం ఏం రెహమాన్ పై పోలీసులు తప్పుడు కేసులు పెట్టడం సరికాదని అన్నారు. పోలీసులు ఇప్పటికైనా విలేకరుల పై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని లేదంటే భవిష్యత్ లో ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్చర్ల విలేకరులు శ్రీధర్, సత్తార్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా ఉపకార వేతనానికి నలుగురు విద్యార్థులు ఎంపిక






మల్దకల్ మేజర్ న్యూస్: జాతీయ ప్రతిభ ఉపకార వేతన పథకానికి ( ఎ న్ ఎం ఎం ఎ న్ ) క్ు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం ప్రకటించిన ఎన్ . ఎం.ఎం.ఎస్. ఫలితాల యందు బిజ్వారం పాఠశాలలో 8వ తరగతికి చెందిన 1.సోని 2.%ఖ%.పవన్ కుమార్ 3.సోమనాథ్ ఆచారి 4.రాజశేఖర్ అను నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.వీరికి 9 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12,000 రూపాయల ఉపకార వేతనం లభిస్తుంది. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మహేష్, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీలమ్మ, ఉపాధ్యాయులు మరియు కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నిరుపేదల కోరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి గుండుమాల్ మండలంలోని విరారం కొమ్మూరు పెద్ద తాండా అప్పయపల్లి పలు గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకిరెడ్డి విక్రమ్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన అర్హత పత్రాలు (ప్రొసీడింగ్స్) అందేశారు అనంతరం ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని ప్రతి పేదవాడి కల నెరవేర్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎం పి డి ఓ వేణు గోపాల్ రెడ్డి మరియు హౌసింగ్ ఎ ఇ స్థానిక నాయకులు కరణం మల్లికార్జున్ వెంకట్ రాములు కృష్ణయ్య పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ నివారణ అందరి బాధ్యత

### - మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పర్యావరణానికి హాని కారకమైన ప్లాస్టిక్ను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు-అభివృద్ధికి మలుపు అనే కార్యక్రమాన్ని 5వ రోజు పురపాలికలోని 3వ వార్డులో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తడి చెత్త,పొడి చెత్త వేరు వేరు చేసి ఎరువులుగా తయారు చేసి మొక్కలకు వాడేటట్టు చూడాలని, ప్లాస్టిక్ సంచులు వాడకుండా నారతో తయారుచేసిన సంచులను మాత్రమే వాడాలని,పర్యావరణాన్ని పరి రక్షించాలని చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మహిళా సంఘం సభ్యులకు సూచించారు.అలాగే ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, మహిళా సంఘం సభ్యులు బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి. - సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజీ మార్గమే రాజ మార్గం అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశించి శుక్రవారం పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆమెమాట్లాడుతూ..రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరిం చడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుం దని తెలిపారు. తదుపరి నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న, ఇదివరకు ఇచ్చిన 6500 కేసులను టార్గెట్ దృష్టిలో పెట్టుకొని ఎన్ని కేసులను రాజీ చేస్తారోనని ఆరాదీశారు. ఇచ్చిన టార్గెట్ ను కేసులని రాజీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. త్వరగా పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ చర్యలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొన సాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను, ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోకదాలథ్ లో రాజి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు , లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య, కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

### - ఎంఈఓ ఝాన్సీ రాణి



**చారకొండ: మేజర్ న్యూస్ :** విద్యార్థుల%అబ% ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఎంఈవో ఝాన్సీరాణి, జిహెచ్ఎం భగవాన్ రెడ్డి అన్నారు. శు క్రవారం మండలంలోని చారకొండ, జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఝాన్సీరాణి, జీహెచ్ఎం భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొపేసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామసభనిర్వహించారు. చారకొండలో జీహెచ్ఎం భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఈవో ఝాన్సీరాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాములు, ఉపాధ్యాయులు కమలాకర్, యాదగిరి, రామకృష్ణ ,అంజయ్య, బాలాజీ, డాక్యనాయక్, సత్యనారయణ, సీఆర్పీ యాదయ్యగౌడ్, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, సుధేష్ణ, వెంకటమ్మ, ఆశ వర్కర్లు సత్యవతి, డాక్టర్ హరినాథ్, వీరబొమ్మ శ్రీనివాసులు, ఎండి. జహు ర్, బాల్ రాజు, పరంజ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాంబాబు మరణం వైద్యరంగానీకె తీరని లోటు

### -డాక్టర్స్ అసోసియేషన్ ఘన నివాళి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** డాక్టర్ రాంబాబు మరణం వైద్యరంగానీకి, సమాజానికీ తీరని లోటని వైద్యరంగానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని డాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి,ఆర్ ఎస్ ఎస్ నగర సంఘచాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి అన్నారు.డాక్టర్ రాంబాబు సంతాప సభ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూల మాలలి వేసి చేతిలో దీపాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులకు ఎ చిన్న సమస్య లు వచ్చిన ముందుండి పరిష్కరించే గొప్ప వైద్యుడు రాంబాబు అని ఆయన ఆశయ సాధాన కొరకు ప్రతి ఒక్కరుకృషి చేయాలని అన్నారు, అనంతరం పలువు రు వైద్యులు మాట్లాడుతు డాక్టర్ రాంబాబు వైద్య శిబిరాల ద్వారాఎంతోమంది పేద రోగులకు చేసిన వైద్య సేవలతోపాటు,ఆధ్యాత్మిక ,సామాజిక కార్యక్రమాలను నిర్వహించి పర్యావరణ పరిరక్షణను నిజజీవితంలో పాటించి చూపించారని పేర్కొన్నారు.మానవసేవే మాధవసేవగా భావించి అనేక సామాజిక కార్యక్రమా లలో ముందుండి నడిపించిన గొప్ప వైద్యుడని ఆయన సేవాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్,డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్, ఐ ఎం ఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై మల్లికార్జున్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మల్లికార్జున్, వైద్యులు నవీన్, కృష్ణారెడ్డి ప్రసాద్ శెట్టి,మధు సుధన్ రెడ్డి,బాల్ రాజ్ గందె కార్తీక్ రంజిత్,క్రాంతి కుమార్,శివ చందర్గౌడ్, చంద్రుమెదక్, మనివర్ధన్ రెడ్డి, పద్మకళ, గీత, దీపిక, అక్షిత రెడ్డి, జ్యోతి రాథోడ్, జ్యోతి గాలేతదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి యువజన కాంగ్రెస్ ఆర్థిక సహాయం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన మేడమోని భాను ప్రసాద్ ఉప్పునుంతల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఈ సంవత్సరం 10వ తరగతిలో 500 మార్కుల పైచిలుకు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఉన్నత చదువుల కోసం సికింద్రాబాద్ ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటూ, ఉదయం న్యూస్ పేపర్లు వేస్తూ హాస్టల్ ఫీస్ కట్టుకుంటున్న భానుకు యువజన కాంగ్రెస్ ఉప్పునుంతల మండలం ద్వారా 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ నిరుపేద విద్యార్థులకు, వెనుకబడిన వారికి,ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుంది అని అన్నారు. నేటి యువత దేశానికి ఆదర్శంగా నిలవాలి, ప్రతి విద్యార్థి యొక్క లక్ష్యం చదువు - అన్వేషణ మార్గంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడమోని భాస్కర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూరి రేణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు మొగిలి మహేష్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎడ్ల నరేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మండలి శివ శంకర్, పానం సైదులు, గుద్దటి బాలరాజు, కొట్టే శ్రీను, మాత్రు నాయక్, రేణయ్య అఖిల్,వగ్గు శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పునుంతలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో గ్రామసభ సమావేశం**



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన మండలస్థాయి అధికారులతో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తుందని, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు వంటి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం బడి బాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడిఈడు గల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాలు, యువజన సంఘాల సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా అందరూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాసరెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిచ్యా నాయక్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ శ్యాంసుందర్ గౌడ్ ,సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాని పర్యవేక్షించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం పరిధిలోనిదంతనూరు గ్రామంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఫ్రైడే డ్రై డే కార్యక్రమని పర్యవేక్షించడం జరిగింది. ఈ పర్యవేక్షణ లో భాగంగా మదనాపురం %ూఎజ% పరిధిలోని దంతనూరు గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి వనపర్తి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల నుండి వచ్చే మలేరియా, చికెన్గున్యా ,డెంగ్యూ, ఫైలేరియా,మెదడు వాపు వంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే గా నిర్వహించి ఇంటి పరిసరాల చుట్టు నీరు నిలువ ఉండకుండా ఈగలు దోమలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు మంచి నీటిని కాచి చల్లార్చుకొని వడపోసుకొని తాగాలని అదేవిధంగా దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలని దోమతెరలు వాడాలని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు , డిప్యూటీ డి ఎమ్%డ%హెచ్ ఓ బి. శ్రీనివాసులు ,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ మేడం, స్థానిక వైద్య అధికారి డాక్టర్ భవాని రెడ్డి, ఎంపీడీఓ, తహసిల్దార్, సురేశ్ గౌడ్ హెల్త్ అసిస్టెంట్, చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి మరియు ఆశలు,తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత మునిసిపల్ ఇంచార్జి కమిషనర్ గా శశిధర్



**అమరచింత, మేజర్ న్యూస్ :** అమరచింత మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ గా శశిధర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు పనిచేసిన కమిషనర్ రవిబాబు హైదరాబాద్ సిడి ఎంఎ ఆఫీస్ కు బదిలీ అయ్యారు. ఆత్మకూరు పురపాలక కార్యాలయంలో పనిచేస్తున్న కమిషనర్ శశిధర్ అమరచింతకు ఇన్చార్జి కమిషనర్ గా వచ్చి బాధ్యతలను స్వీకరించారు. ఇన్చార్జి కమిషనర్ కు పురపాలక సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం పురపాలక కార్యాలయ ఆవరణలో శశిధర్ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవరణలోని చెత్తాచెదారం పురపాలక సిబ్బందితో శుభ్రం చేయించారు. ప్రతి శుక్రవారం డ్రైడే ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యాలయ ఆవరణ లోని చెట్లకు శశిధర్ నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**-జిల్లాలో ప్రారంభమైన బడిబాట, -ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి**
**-జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్**





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం తాడూరు, వెల్దండ, కల్వకుర్తి మండల కేంద్రాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ రమేష్ కుమార్, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు అందజేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, టెస్ట్ బుక్ మేనేజర్ మన పాడు నరసింహులు, యంఈఓలు శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్ , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నీరుగార్చకండి - డీఆర్డీవో చిన్న ఓబులేశు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** పేద మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉండాలని, సమాజం లో, కుటుంబంలో తమ కంటూ ఒక గుర్తింపు ఏర్పర్చుకునే గొప్ప లక్ష్యం తో ప్రభుత్వం మహిళా సంఘాలకు స్త్రీనిధి, బ్యాంకు లింకేజి ద్వారా అత్యవసర, జీవనోపాధి రుణాలు అందచేస్తోందని అయితే కొందరి అవగాహన రహిత్యమైన చర్యల కారణం గా తీసుకున్న అప్పు సరైన వాయిదాలు చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకు పోయి ఆ లక్ష్యం నీరు గారుతోందని, పేద మహిళలకు ఋణ సదుపాయం అందించేందుకు అవకాశం లేకుండా పోతోందని డీఆర్డీవో చిన్న ఓబులేశు అన్నారు. శుక్రవారం బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామం లో స్త్రీనిధి రుణాల మొండి బకాయి దారులతో ప్రత్యేక అవగాహనా సమావేశం నిర్వహించారు. గ్రామ సంఘం పరిధి లో ని చిన్న సంఘాల్లో ఏ ఒక్క సభ్యురాలు బకాయి ఉన్నా ఆ సంఘాలు స్త్రీనిధి ఋణ మంజూరు కు అర్హత కోల్పోతాయన్నారు. సభ్యులు తాము తీసుకున్న అప్పులను క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించాలని దీని వల్ల అన్ని సంఘాలు రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని, మరియు ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ కి అర్హులవుతారని పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం, మహిళలను కోటీశ్వరులను చెయ్యాలన్న లక్ష్యం తో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యుల కు వివిధ జీవనోపాధులకై రుణాలను, సబ్సిడీపై కొన్ని పథకాలను అందిస్తుందని సంఘ సభ్యులు సంఘటితంగా ఉండి మొండి బకాయిలు ఏర్పడకుండా తమ గ్రామసంఘ నిర్వహణ జరుపుకొని అందరికి ఆదర్శంగా ఉండాలని అయన సూచించారు. కార్యక్రమం లో స్త్రీనిధి రీజినల్ మేనేజర్ మహేంద్రకుమార్, మేనేజర్ విక్రమ్ కుమార్, సీసీ రామస్వామి, వీవోఏ లు, పలు సంఘాల లీడర్ లు సభ్యులు పాల్గొన్నారు.

# శతాబ్దకాలంగా పేదల కు అండ గా సిపిఐ పార్టీ

**- కామ్రేడ్ బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ మండల 18వ మహాసభ లుశుక్రవారం కుమ్మెర గ్రామంలో సీతారాముల అధ్యక్షతననిర్వహించారుఈ మహాసభకుముఖ్యఅతిథిగా హాజరైనసిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బాల నరసింహ మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు అయిందని నాటినుండి నేటి వరకు ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఘనత సిపిఐది అని తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నిర్వహించి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ లక్షల ఇళ్ల స్థలాలు ఇప్పించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు కానీ మనదేశంలో బిజెపి ప్రభుత్వ పాలనలో మత విద్వేషాలతో ప్రజలను మరో వంద సంవత్సరాలు వెనక్కి నెట్టే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని అన్నారుఖనిజ సంపద దోపిడీ చేసుకొనుటకు అవకాశం లేకుండా గిరిజనులచైతన్యతను ప్రతిఘటిస్తున్నారని కోపంతో ఆపరేషన్ కగర్ పేరుతో మావోయిస్టులను, అమాయకు గిరిజనులను హత మారుస్తూన్న ఈ బిజెపి ప్రభుత్వం మొన్న కాశ్మీర్లో జరిగిన పహల్గం దాడిలో అమాయకమైన 26మంది భారతీయులనుహతమార్చిన టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించిన పాకిస్తాన్తో చర్చలు చేస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలని భారతదేశంలోని రాజకీయ పార్టీలు మేధావి వర్గాలు సూచనలు చేస్తున్న పట్టించుకోకుండా వాళ్లని కాల్చిచంపుతున్నారన్నారు. కాల్చి పారేయడం ఆపేసి వాళ్లతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందరికీ విడుదల చేయాలని మిగిలిపోయిన రుణమాఫీని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు యువ వికాసం పేరుతో ఇస్తున్న లోన్లను రాజకీయ నాయకులతో లబ్ధిదారులు ఎంపిక కాకుండా పూర్తిగా అధికారులతో చేయాలని ఎంపికలో తప్పులు జరిగితే దానికి అధికారులను బాధ్యులను చేసి తప్పులు తేలుతే ఉద్యోగాల నుంచి తొలగించే విధంగా జీవోలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇల్లు లేని నిరుపేదాలకు ఇండ్లు ఇవ్వాలని ఆయన అన్నారు ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులకు చర్యలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి ప్రకటన స్వాగతిస్తున్నాం దీనిని కచ్చితంగా అమలు చేయాలని ఆయన కోరారు ఈ మహాసభలలోసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి వార్ల వెంకటయ్య జిల్లా సమితి సభ్యులు టి.కృష్ణాజి కొమ్ము భరత్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర నాగర్ కర్నూల్ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్యఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ మండల నాయకులు గౌరమ్మ కాజా గోపి చారి కొత్త రామస్వామి శేఖర్ హుస్సేన్ బుచ్చన్న బీర్ల బాలయ్య తదితరులు ఈ మహాసభల్లోపాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి




**గద్వాల మేజర్ న్యూస్:** ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ వామపక్ష, అఖిలపక్ష పార్టీలు %ు% ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నిరసన ధర్నా. మధ్యభారతంలోని హింస ను విడనాడి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరుపాలి. ఆపరేషన్ కగార్ ను ఆపవేసే దాకా పోరాడుతాం. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శివెంకటస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యదర్శి .జమ్మిచెడ్ కార్తీక్, తదితరులు తెలంగాణ రాష్ట్ర అఖిల పక్ష పార్టీల కమిటీ పిలుపు మేరకు వివిధ వామపక్ష, అఖిలపక్ష పార్టీలు %ు% ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత బస్టాండ్ సమీపంలో నిరసన ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ, సిపిఎం, బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ న్యు డెమోక్రసీ పార్టీ, పివైఎల్, %దీ=ాం% బి ఆర్ ఎస్ వి ,రైతాంగ సమితి,టి సి ఎల్ సి , ఏఐకేఎస్ రైతు సంఘం,ఏఐటీయూసీ ,సీఐటీయూ, ఏఐఎస్ఎఫ్, రిక్షా కార్మికులు, హమాలీ సంఘాల , కుర్వ పల్లయ్య, జి గోపాల్, గోపాలరావు, సుభన్, ఫయాజ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బీరెల్లి దానయ్య, బి ఆర్ ఎస్ వాల్మీకి, సీపీఐ ఆశన్న, ఏఐటీయూసీ నాయకులు రంగన్న, ,సీఐటీయూ నాయకుడు నరసింహులు, ఏఐఎస్ఎఫ్ ప్రవీణ్ , ధర్మాన, తిమ్మప్ప, మస్తాన్, చిన్న, రవి,తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

### ఫర్టిలైజర్ షాపులు తనిఖీ



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట ఏదుల మండలాలని గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ ఎస్సై నరేష్ కుమార్ శుక్రవారం నాడు తనిఖీ చేశారు ఫర్టిలైజర్ దుకాణం దారులు లైసెన్సు విత్తన రిజిస్టర్ మెయింటెన్స్ చేయాలని సూచించారు ధరల పట్టిక ప్రదర్శించాలని రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని లేనిచో చట్ట పర మైన చర్యలు తీసుకొనబడనని హెచ్చరించారు రైతులకు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రషీదులు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### చిట్యాల లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జూన్ 6 న బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ గ్రామస్తులకు ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించండి అని కోరారు. ప్రభుత్వ బడుల్లో పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య అందుతున్నాయని తెలియజేశారు. మీ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో తప్పక చేర్పించండి అని ప్రభుత్వ బడులో గల విద్య సౌకర్యాల ను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవయ్య, బూరోజు గిరిరాజాచారి, సిద్ధి రవి, సతీష్, జితేందర్, సుచరిత, శోభ,శిరీష, సుమిత్ర, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ అద్దంకి సునీత



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సమస్యల కోసం మండలంలో ఈనెల 3 నుంచి చేపట్టిన రెవెన్యూ సదస్సులు శుక్రవారం ముగిశాయి. మండలంలోని సిరసనగండ్లలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ అద్దంకి సునీత పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి రైతులకు భూసమస్యలు లేకుండా చూస్తామని తహసిల్దార్ అద్దంకి సునీత అన్నారు . కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహరెడ్డి, కళ్లు సురేందర్రెడ్డి, నారయణ్ సందీప్ రెడ్డి, గ్వార సురేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

### జనం సాక్షి టీవీ ఎడిటర్ ఎం ఎం రెహమాన్ పై అక్రమ కేసు ఎత్తివేయాలి. అంబేద్కర్ చౌరస్తాలో నిరసన

**గద్వాల మేజర్ న్యూస్:** అక్రమంగా అన్యాయంగా జనం సాక్షి ఎడిటర్



రహమాన్ పై కేసు నమోదు చేయడానికి నిరసిస్తూ టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డీఎస్పీ మొగులయ్య, కలెక్టరేట్ సూపరింటెంట్ కరుణాకర్ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతూ బుధవారం (ఈనెల నాల్గవ తేదీన) రోజున జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఆలంపూర్ నియోజకవర్గ రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర జరిగిన గొడవలో జనం సాక్షి, జనం టీవీ ఎడిటర్ రహమాన్ ను అన్యాయంగా, అక్రమంగా కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ లో ఏ2 నిందితునిగా చేర్చారు. వాస్తవంగా పత్రిక ఎడిటర్ నాల్గవ తేదీ బుధవారం రోజు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నాడు. దీనికి తగ్గ సాక్షాలు ఉన్నాయి. కానీ ఫ్యాక్టరీ యజమాన్యం అన్యాయంగా, దుర్మార్గంగా ఈ కేసులో సంబంధంలేని వ్యక్తులపై ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురి చేసేలా చూస్తున్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం. గొడవలు సంబంధం లేని, సంఘటన స్థలం దగ్గర లేని పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి. దీనిపై ఎంక్వయిరీ చేసి మమ్మల్ని ఒక వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ వెంకటేష్, ఆంధ్రప్రభ మధు, ఏబీఎన్ పురేందర్, హరికృష్ణ, మన తెలంగాణ ముస్తఫా, సిరాజ్, 4 టీవీ ఇబ్రహీం, చుక్క సుదర్శన్, కిరణ్ జహీర్, ఇస్మాయిల్, ఆనంద్, మూర్తి, సంగమేశ్వరప్ప, రామాంజనేయులు, నరసింహులు, మహబూబ్, గోపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

### వానకాల పంటలు. మట్టి ఆరోగ్య నిర్వహణపై “వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్” రైతులకు అవగాహన....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం అప్పారాల గ్రామంలో శుక్రవారం “వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వానకల పంటల నిర్వహణ, మట్టీ ఆరోగ్య నిర్వహణపై ప్రధానంగా దృష్టి సారించింది. ఈ సందర్భంగా గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ కేంద్రం నుండి డా. జి. భవానీ , భారత నూనెగింజలు పరిశోధనా సంస్థ (ఐఐఒ ర్), హైదరాబాద్ నుండి సీనియర్ శాస్త్రవేత్త డా. జవహర్ లాల్ , వ్యవసాయ శాఖ ఎఈఓ బి. శ్రీనివాస్ మరియు ఉద్యానవ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. జవహర్ లాల్ వరిని వరి తర్వాత వరిసాగు వెళ్లవద్దని, ఎందుకంటే అది దీర్ఘకాలంలో మట్టిని దెబ్బతీస్తుంది అని చెప్పాడు, ప్రత్యామ్నాయంగా తక్కువ వ్యవధి గల నూతన రకాల వేరుశనగ, రెడిస్ను, నువ్వులు మరియు సనఫ్లవర్ వంటి నూనె గింజ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. డా. భవాని వరిలో సన్నగింజ రకాల గురించి, అలాగే వరి పంట నిర్వహణపై సమగ్రంగా రైతులకు వివరించారు.తదనంతరం హార్టికల్చర్ అధికారి సురేష్ మాట్లాడారు. తోటల పంటలపై ఉన్న సబ్సిడీ పథకాల గురించి, ఆయిల్ పామ్ సాగులో ఉన్న ప్రాధాన్యత మరియు అందుబాటులో ఉన్న మద్దతుల గురించి వివరించారు. కార్యక్రమం అనంతరం ఆయిల్ పామ్ పొలాన్ని సందర్శించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**గండీడ్ మేజర్ న్యూస్:** జంగం రెడ్డిపల్లి,రుసుంపల్లి,చిన్నవార్వాల్,పెద్ద వార్వాల్ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, ఆంజనేయులు గౌడ్, భీమయ్య,మొగులయ్య, తిరుపతయ్య, వెంకటేష్, శ్రీనివాస్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచండి....

#### జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి....




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో విద్యా శాఖ, వైద్య శాఖ, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో బడి బాట కార్యక్రమం పై సమన్వయ సమావేశం నిర్వహించారు. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.యం, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు సమన్వయంతో పని చేసి ఇంటింటికి తిరుగుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని ఆదేశించారు. జిల్లాలో చాలా మంది పేద ప్రజలు ఉన్నారని, కేవలం విద్య ద్వారా నే తమ తలరాతలు మారుతాయనే ఉద్దేశ్యంతో అప్పులు చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. వాస్తవంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా నైపుణ్యవంతులు ఉంటారని, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధించకపోవడం వల్ల పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కలగటం లేదన్నారు. ఇప్పుడు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకాలు సైతం జరిగినందున ఇక తల్లిదండ్రుల నమ్మకాన్ని సాధించి నమోదు శాతం గణనీయంగా పెంచాలని ఆదేశించారు. బడిబాటలో భాగంగ జూన్ 9న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభ నిర్వహించేందుకు రెండు రోజుల ముందు పంచాయతీ సెక్రటరీ ద్వారా నోటీసు జారీ చేసి ప్రజలందరిని సభకు తప్పించాలని సూచించారు. ఈ సభలో బడిబాట కార్యక్రమం తో పాటుగా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. బడి బడి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు మహిళా సంఘాల నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి బడి ఈడు వచ్చిన పిల్లలను, బడి మానేసిన పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎనిమిది పది తరగతి లోపల బడి మానేసి బాల్య వివాహాలు చేసేందుకు చూస్తుంటారని అందువల్ల డ్రాప్ అవుట్ అమ్మాయిలను అందరిని పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. జిల్లాలో 330 ఎన్రోల్మెంట్ పాఠశాలలు ఉన్నాయని వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. జూన్ 10వ తేదీ లోపల అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఏక రూప దుస్తులు పాఠశాలలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని అదే రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మండల విద్యాధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా నామాజీ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉద్యమ నేత బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ జన్మదిన వేడుకలు శుక్రవారం నిరాడంబరంగా జరుపుకున్నారు.కేవలం తన కుటుంబ సభ్యులు ఇద్దరు కుమారులు కోడళ్ళు మనువలు మనుమరాళ్ల తో కలిసి శ్రీశైలం మల్లికార్జున సన్నిధిలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తన సొంత ప్రాంతం నారాయణపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆభగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి....

### క్షయ వ్యాధి. మధుమేహం వ్యాధులను గుర్తించి అరికట్టాలి..
### వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి...
### జిల్లా వైద్యశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీజనల్ వ్యాధుల అరికట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్షయ వ్యాధి, మధుమేహం వ్యాధులను గుర్తించడం, అరికట్టడంలో తీసుకుంటున్న చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ వర్షాకాలంలో జిల్లాలో డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వాంతులు విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబల కుండ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వేలు నిర్వహించి రికార్డులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. మధుమేహం, క్షయ వ్యాధి గ్రస్తులకు అందించే వైద్య సదుపాయం, వాడుతున్న మందులపై వైద్య రిపోర్టును ఒక ఆన్లైన్ పోర్టల్ లో నిక్షిప్తం చేస్తూ ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలను అప్డేట్ చేసుకునే ప్రత్యేక యాప్ జూన్ 20 వరకు అందుబాటులోకి వస్తుందని, అందుకు అవసరమైన వివరాలు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలపై సమీక్షిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఏ. ఎన్.సి. చెకప్ లు సమయానుసారం నిర్వహిస్తూ ప్రసవాలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ రామచంద్ర రావు డాక్టర్ పరిమళ ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో త్వరితగతిన వరి ధాన్యం అన్‌లోడ్ చేయాలీ...
### అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు....



**వనపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రైస్ మిల్లుల కు పరిధాన్యంతో వచ్చిన లారీలను వెంటనే ఆన్ లోడ్ చేసుకుని తిరిగి పంపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు రైస్ మిల్లర్లకు సూచించారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని సప్తగిరి, సాయి గోపాల్ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వస్తున్న ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడ్ చేయాలని మిల్లు యజమానులను ఆదేశించారు.ధాన్యం అన్‌లోడ్‌లో జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీనిపై స్పందిస్తూ, "ఎక్కువ కోతలు (కటింగ్స్) లేకుండా, త్వరితగతిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలి. తరుగు పేరుతో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దు" అని ఆయన స్పష్టం చేశారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందించి, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత మిల్లు యజమానులపై ఉందని వెంకటేశ్వర్లు గారు అన్నారు. ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయన మిల్లు యజమానులకు సూచించారు.

## ముగిసిన వేసవి నెట్ బాల్ శిక్షణ శిబిరం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ ఆదేశానుసారం మే 1 నుండి జూన్ 6 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ధన్వాడ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన నెట్ బాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగిసినట్లు ఈ శిక్షణ శిబిరంలో బాల బాలికలు పాల్గొన్నారు కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ ముగింపు కార్యక్రమంలో పి ఈ టి రవికుమార్ టీచర్ వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెద్దమందడి జూనియర్ కళాశాల అధ్యాపకుల అడ్మిషన్ల బాట



**పెద్దమందడి మేజర్ న్యూస్:** కళాశాలల పున ప్రారంభంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దమందడి అధ్యాపకులు అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు పెద్దమందడి లో ఇంటింటికి వెళ్లి కళాశాల గురించి వివరించడం జరిగింది అలాగే మనీగిల్ల గ్రామంలో కూడా 10 పాసైన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మొదటి సంవత్సరం అడ్మిషన్ల గురించి వివరించడం జరిగింది. ఈరోజు అడ్మిషన్ డ్రైవ్ లో కళాశాల అధ్యాపకులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు తిరుపతయ్య, అర్థశాస్త్ర అధ్యాపకులు పోల్కంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు రఘు, వృక్ష శాస్త్ర అధ్యాపకులు గోవర్ధన్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు చెన్నకేశవులు, జీవశాస్త్ర అధ్యాపకులు మహేందర్ అడ్మిషన్ లైవ్ లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరి,తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించండి.

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలాల్లో చేరి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గించాలని పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఈరోజు భూనాదిపురం, సూగురు గ్రామాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థుల కోసం ఇంటింటి ప్రచారం చేస్తూ అక్కడి విద్యార్థులను కలవడం జరిగింది. పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రైవేటు కళాశాలల మోజులో పడి తల్లిదండ్రులకు ఆర్థిక భారం చేయొద్దని, తమ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఐసి గ్రూపులతోపాటు అధునాతన సైన్స్ లాబొరేటరీ సదుపాయాలు ఉన్నాయని, మంచి ప్లేగ్రౌండ్, ప్రతి శనివారం ఆటల కార్యక్రమం ఉంటుందని, మా కళాశాలలో ఎంపీసీ బైపీసీ సిఇసి ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం లో గ్రూపులు కలవని ,అక్కడి ఆయా గ్రామాల విద్యార్థులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా భూనాదిపురం, సుగురు గ్రామాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు మా కళాశాల యొక్క ఉత్తమ ఫలితాలను, సదుపాయాలను తెలుసుకొని ఆ గ్రామాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు సంతృప్తికరంగా అడ్మిషన్స్ తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అడ్మిషన్ డ్రై కు వెళ్లిన అధ్యాపకులలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు సి.కృష్ణయ్య తెలియజేశారు. సూగురు జిల్లా ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులు ఎప్పుడు కూడా తమ వంతు సహకారాన్ని మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ విద్యార్థులు చేరుటకు తమ వంతు సహకారాన్ని అందిస్తూ వస్తున్నారని వారికి మా కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థుల అడ్మిషన్స్ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ అధ్యాపకులు సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, నవీన్ కుమార్, ఈశ్వర్ పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలాలను బలోపేతం చేయాలి. బి ఆర్డీఓ రాంచందర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆర్డీఓ రాంచందర్ కోరారు. శుక్రవారంనారాయణపేట మండలం పేరపళ్ళ,జాజాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన గ్రామ సభలకు ఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించాలని అలాగే ప్రభుత్వం అందించే ఉచిత సేవలను విద్యార్థుల తల్లి దండ్రలకు స్పష్టంగా తెలియ జేసి, గ్రామం లోని విద్యార్థు లందరు మన ప్రభుత్వ బడిలోనే చదువుకునేలా ప్రోత్సాహించాలని కోరారు,ఈ సందర్భంగా ఉపాధ్యాయుల చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ అనంత కృష్ణ, ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గనులు భూగర్భ శాఖ జీరో అనుమతి పద్ధతిని వినియోగించుకోవాలి
### - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖలు చేపట్టిన నిర్మాణాలకు బిల్డింగ్ స్టోన్, రోడ్ మెటల్ (కంకర రాయి) గ్రావెల్ (మొర్రం) కొనుగోలు చేయడం కోసం గనులు,భూగర్భ శాఖ ప్రవేశపెట్టిన జీరో పర్మిట్ సిస్టం ను వినియోగించుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో శుక్రవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గనుల భూగర్భ శాఖ జీరో పర్మిట్ సిస్టం ద్వారా ప్రభుత్వానికి చెల్లించే రెవెన్యూ లీకేజీని అరికట్టవచ్చని, అలాగే ప్రభుత్వ పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు ఖనిజాల కొనుగోలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ నిర్మాణాలలో ఉపయోగించే ఇసుక తెలంగాణా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి బల్క్ ఆర్డర్ల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసిందిగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని అదనపు కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మన నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ ఇంజనీర్ శాఖలు చేపట్టిన నిర్మాణాలకు ఇసుక తెలంగాణా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గనులు మరియు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్, డిఎస్పీ నల్లపు లింగయ్య, పీ.ఆర్. ఈఈ హిర్యా నాయక్, హౌసింగ్ పీ.డీ.శంకర్ నాయక్,ఇరిగేషన్ ఈఈ బ్రహ్మానందం, మిషన్ భగీరథ ఈఈ రంగారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, నారాయణపేట జిల్లాకు చెందిన వివిధ ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు పంపింగ్ ద్వారా నీటిని విడుదల
### నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు పంప్ హౌస్ 2వ దశ దగ్గర నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం డాక్టర్ పర్ణిక రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు మోటార్ల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు నుంచి కోయిల్ సాగర్ కు రోజుకు 315 టిఎంసిల నీటిని తీయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యం అని అన్నారు కోయిల్ సాగర్ నీటిని రైతు పొలాలకు అందించి పంటలను పండించడంతోపాటు భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ తాసిల్దార్ రామకోటి. మార్కెట్ చైర్మన్ శివారెడ్డి. ఎస్ సూర్య మోహన్ రెడ్డి. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జి కృష్ణయ్య .ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా వేణుగోపాలస్వామి విగ్రహాల ఊరేగింపు..





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని యాదవ్ నగర్ లో కొలువైన వేణుగోపాలస్వామి ఆలయ పున ప్రతిష్టాపన వేడుకలు కనుల పండుగగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు శుక్రవారం ఉదయం 8 గంటలకు పడమటి ఆంజనేయస్వామి ఆలయం నుంచి వేణుగోపాలస్వామి గణపతి గరుత్మంతుడు విగ్రహాలను వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా వేణుగోపాలస్వామి ఆలయానికి తరలించారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిడి శ్రీహరి లలిత దంపతులు ఊరేగింపులో పాల్గొని చిన్నారులు, భక్త భజన బృందం ఆధ్వర్యంలో కోలాటం నృత్యాలు కీర్తనలతో అలరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్. కోశాధికారి కట్టా సురేష్ గుప్తా, రఘు ప్రసన్న బట్, సెక్రటరీ కావలి శ్రీహరి, ఉపాధ్యక్షులు కావలి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి వాసవి రాము, కర్ని గోవర్ధన్, నేతలు కోళ్ళ వెంకటేష్, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి నర్సిములు, మామిళ్ల బుగ్గప్ప,ఇతర నాయకులు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిరుత పులిని బంధించడానికి బోన్ ఏర్పాటు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న పింజరిగుట్ట లో చిరుత పులి సంచరిస్తున్న అడుగుజాడలను గుర్తుపట్టి శుక్రవారం ఫారెస్ట్ అధికారులు బోన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ, మేకల యజమానులు భయాందోళన గురి కావద్దని సూచించారు. సీసీ కెమెరాలు పాటు చేసి బోన్ ఏర్పాటు చేయడం వలన చిరుత పులి బోనులో చిక్కుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఫారెస్ట్ అధికారి రాజశేఖర్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, రామస్వామి, చాకలి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్కౌట్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మిడ్జిల్ పరిధిలోని 9వ వార్డులో కట్ట మమత అనే మహిళ లబ్ధిదారుకు పంచాయతి సెక్రటరీ సాయన్న ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ను శుక్రవారం అందజేసారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట్ల పర్వతాలు తో కలిసి మార్కౌట్ వేసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జంగయ్య ,మోహన్ దాస్ ,బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీలోని 3వార్డులో శ్రేయాన్ అనే 10 ఏళ్ల బాలుడు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తండ్రి కాంగ్రెస్ నాయకుడు బొక్క రాఘవేందర్ ను స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శుక్రవారం కలిసి పరామర్శించారు. శ్రేయాన్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఎమ్మెల్యే తల్లి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు వేసి ఇంటి నిర్మాణ పనులను శుక్రవారం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డిని ఆహ్వానించడంతోపాటు ఆమె చేతులమీదుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ పేదల ఇళ్ల కోసం ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఇ ఖాజా మైనోద్దీన్, వార్డ్ ఆఫీసర్ కృష్ణయ్య, ఆంజనేయులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కె. అనంత కిషన్, మణెమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, తయాబ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**గండీడ్ మేజర్ న్యూస్:** చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య,బి.మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్,కె.తుకారం గ్రామస్తులు జనార్దన్ రెడ్డి,కృష్ణయ్య యాదవ్, కొండమోని పవన్,గొడుగు కొండయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరు కల్యాణ మహోత్సవం

- గోవిందా గోవింద అంటూ భక్తుల తన్మయత్వం
- జై శ్రీమన్నారాయణ అంటూ పారవశ్యం





**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ వైష్ణవ ఆలయమైన శ్రీపురం శ్రీరంగనాయకస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీభూనీల సమేత శ్రీ రంగనాథస్వామి తిరు కల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఉదయం స్వామివారి ఎదుర్కోలు, పల్లకీసేవ అనంతరం వేలాది మంది భక్తుల సమక్షంలో రంగనాథస్వామి కల్యాణం కనుల పండుగగా జరిగింది. గోవింద నామస్మరణతో శ్రీపురం మార్మోగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు కల్యాణోత్సవం తిలకిచ్చేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా భక్తులు కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహపరిచారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం మాడవీధుల్లో రథోత్సవం శోభాయమానంగా జరిగింది. గోవిందా అంటూ శ్రీరంగనాథస్వామి రథాన్ని భక్తులు లాగుతూ ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఆలయ ధర్మకర్త రంగాచార్యులు కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలు చదువులో అంతర్భాగం

- జిల్లా మత్స్యశాఖ ఏడి రజని - చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్
- ముగిసిన వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం



**లింగాల, మేజర్ న్యూస్:** క్రీడలు చదువులో అంతర్భాగమని విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకుంటూ క్రీడలలో కూడా రాణించాలని జిల్లా మత్స్యశాఖ ఏడి రజని అన్నారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో లింగాల హై స్కూల్ క్రీడామైదానంలో గత 36 రోజులుగా కొనసాగిన కబడ్డీ వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిశాయి.శిక్షణ పొందిన క్రీడాకారులకు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కూడా రాష్ట్ర ,జాతీయస్థాయిలో కబడ్డీ క్రీడాకారిణి అని తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో కెప్టెన్ గా వ్యవహరించడం జరిగిందని గుర్తుచేశారు. క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. డివైఎస్ఓ సీతారాం మాట్లాడుతూ జిల్లాలో 10 శిబిరాలు నిర్వహించినట్టు తెలిపారు. అందులో భాగంగా లింగాలలో కబడ్డీ శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ముగింపు వేడుకల్లో కబడ్డీ పోటీలను నిర్వహించడానికి సహకరించిన టీఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం అభినందించారు. శిక్షణ శిబిరంలో కోచ్ అబ్దుల్లా సహాయ కోచ్ లు నేర్పించిన కబడ్డీ మెలకువలను క్రమం తప్పకుండా సాధన చేసి నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. క్రీడా రంగానికి ప్రభుత్వం చేయూతనందిస్తూ విద్య ,ఉద్యోగాల్లో రెండు శాతం కల్పించిన రిజర్వేషన్లను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన క్రీడాకారులకు పోటీలు నిర్వహించి క్రీడాకారులకు చేయూతనందించిన టిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం కు ఘనంగా సన్మానించారు. కబడ్డీ పోటీల్లో విజేతలకు అదేవిధంగా వ్యక్తిగత విభాగంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సీతారాం, ఎంఈఓ బషీర్ అహ్మద్, బిజెపి మండల అధ్యక్షుడు నవీన్, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కొత్త రామకృష్ణ, పిడి వసంత్ కుమార్, శిబిరం కోచ్ అబ్దుల్లా సహాయ కోచ్ లు కంప హరీష్, కుమార్, ప్యారం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ లో ని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శుక్రవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ వెంకటయ్య, బీఎస్పీ రామకృష్ణ, వైయస్సార్సీపి హుస్సేన్, టిడిపి బాలకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757
6305740350